**ఏటీజీ మిసైల్**

స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన, మ్యాన్-పోర్టబుల్ యాంటీ-ట్యాంక్ గైడెడ్ మిసైల్ (ఎంపీఏటీజీఎం) ఆయుధ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించినట్లు భారత సైన్యం ఏప్రిల్ 14న ప్రకటించింది. డీఆర్‌డీవో రూపొందించిన ఈ వ్యవస్థను ఏప్రిల్ 13న పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ నుంచి పరీక్షించారు. ఈ క్షిపణి వ్యవస్థ అత్యాధునిక యుద్ధ ట్యాంకులను రాత్రి, పగటి వేళల్లో సమర్థంగా ఎదుర్కొంటుంది.



# ప్రపంచంలో అత్యధిక జీడీపీ కలిగిన మొదటి 5 దేశాలు ఏవి?

**1. కింది వాటిని జతపర్చండి.**

| పథకం | ప్రవేశ పెట్టిన సంవత్సరం |
|---|---|
| ఎ. SITRA | 1. 1992 |
| బి. MSY | 2. 1993 |
| సి. PURA | 3. 2004 |
| డి. JRY | 4. 1989 |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-1, సి-3, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-3, బి-2, సి-4, డి-1

**2. కింది వాటిని జతపర్చండి.**

| కర్మాగారం | సహకారం అందించిన దేశం |
|---|---|
| ఎ. రూర్కెలా ఉక్కు కర్మాగారం | 1. దక్షిణ కొరియా |
| బి. భిలాయ్ ఉక్కు కర్మాగారం | 2. పశ్చిమ జర్మనీ |
| సి. దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం | 3. ఇంగ్లండ్ |
| డి. POSCO ఉక్కు కర్మాగారం | 4. రష్యా |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-2, బి-4, సి-3, డి-1
4) ఎ-2, బి-3, సి-1, డి-4

**3. 2011 భారత జనాభా లెక్కల ప్రకారం కింది వాటిలో సరైన ప్రకటన ఏది?**
ఎ. సిక్కిం రాష్ట్రంలో అత్యల్ప జనాభా కలదు
బి. కేరళ రాష్ట్రంలో అత్యధిక లింగ నిష్పత్తి కలదు
సి. బీహార్ రాష్ట్రంలో అత్యధిక జన సాంద్రత కలదు
1) బి, సి 2) ఎ, సి
3) ఎ, బి 4) అన్నీ సరైనవే

**4. 2011 జనాభా లెక్కల ప్రకారం కింది ఏ రాష్ట్రాలు వాటి లింగ నిష్పత్తి ప్రకారం ఆరోహణ క్రమంలో సరిగ్గా అమర్చి ఉన్నాయి?**
1) గుజరాత్< మహారాష్ట్ర< కేరళ
2) మహారాష్ట్ర< గుజరాత్< కేరళ
3) గుజరాత్< కేరళ< మహారాష్ట్ర
4) మహారాష్ట్ర< కేరళ< గుజరాత్

**5. భారత గిరిజన జనాభాలో సుమారు ఎంత శాతం ఈశాన్య రాష్ట్రాల నుంచి జనాభా ఉంటుంది?**
1) 8 శాతం 2) 10 శాతం
3) 12 శాతం 4) 13 శాతం

**6. భారత్‌ను 'జనాభా సంబంధిత డివిడింట్' దేశంగా గుర్తిస్తారు. ఎందుకు?**
1) మొత్తం జనాభాలో స్త్రీ జనాభా అధిక శాతంలో ఉండటం
2) 15 ఏండ్లలోపు వయస్సు గల జనాభా అధిక శాతంలో ఉండటం
3) 15-64 ఏండ్ల మధ్య వయస్సు గల జనాభా అధిక శాతంలో ఉండటం
4) 65 ఏండ్లు పైబడిన వయస్సు గల జనాభా అధిక శాతంలో ఉండటం

**గ్రూప్-1 ప్రత్యేకం**

**7. కింది వాటిలో వర్షాధారితం కాని పంట ఏది?**
1) సజ్జలు 2) వరి
3) జొన్న 4) మొక్కజొన్న

**8. జతపర్చండి.**

| కీలక పదం | ఔచిత్యం |
|---|---|
| ఎ. హరిత విప్లవం | 1. వ్యవసాయ ఉత్పత్తిని గణనీయంగా పెంచిన కొత్త వ్యవసాయ సాంకేతికత |
| బి. హెచ్‌వైవీ విత్తనాలు | 2. అవి రసాయన ఎరువులపై పెద్దగా ఆధారపడటం లేదు |
| సి. జన్యుపరంగా మార్పు చేసిన విత్తనాలు | 3. అవి అధిక మొత్తంలో ఎరువులను తట్టుకోగలవు |

1) ఎ-1, బి-2, సి-3
2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-2, బి-1, సి-3
4) ఎ-3, బి-2, సి-1

**9. కింది వాటిలో 1991లో కొత్త ఆర్థిక విధానం గురించి ఏది నిజం?**
ఎ. 1991 కొత్త ఆర్థిక విధానం దిగుమతి సుంకాలను సరళీకరించింది, సడలించింది
బి. 1991 కొత్త ఆర్థిక విధానం మార్కెట్లను నియంత్రించి ప్రైవేట్, విదేశీ బహుళ జాతి కంపెనీలపై కఠినమైన పరిమితులను విధించింది
1) ఎ 2) ఎ, బి 3) బి 4) ఏదీకాదు

**10. 1991 ఆర్థిక సంక్షోభానికి దారితీసిన విదేశీ మారక ద్రవ్య నిల్వల లోటుకు తక్షణ కారణం ఏమిటి?**
1) రాజకీయ అస్థిరత్వం, అనిశ్చితి
2) చమురేతర దిగుమతులు పెరగడం
3) చమురు, పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతుల విలువ ఒక్కసారి పెరగడం
4) సోవియట్ బ్లాక్ దేశాలతో రూపాయి ద్వారా వాణిజ్యానికి తెరపడటం

**11. కింది కమిటీ అధ్యక్షులను జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. అబిద్ హుస్సేన్ కమిటీ | 1. చిన్న పరిశ్రమలు |
| బి. ఎన్‌డీ తివారీ కమిటీ | 2. ఖాయిలా పరిశ్రమలు |
| సి. ఎస్ఎస్ తారాపోర్ | 3. మూలధన ఖాతా |
| డి. సీ రంగరాజన్ | 4. పెట్టుబడుల ఉపసంహరణ |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-2, బి-3, సి-1, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-1, బి-4, సి-3, డి-2

**12. ప్రత్యక్ష పన్నుల కోడ్ దేనికి సంబంధించినది?**
1) ఆదాయ పన్ను 2) జీఎస్టీ
3) సేవా పన్ను 4) ఎక్సైజ్ డ్యూటీ

**13. జతపర్చండి.**

| కమిటీ | చైర్మన్ |
|---|---|
| ఎ. ట్యాక్స్ రిఫార్మ్స్ కమిటీ | 1. చోక్సి |
| బి. డైరెక్ట్ ట్యాక్స్ కమిటీ | 2. వాంఛూ |
| సి. ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ ఎంక్వైరీ కమిటీ | 3. రాజా చెల్లయ్య |
| డి. డైరెక్ట్ ట్యాక్సెస్ ఎంక్వైరీ కమిటీ | 4. ఎల్‌కే ఝా |

1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-3, బి-1, సి-2, డి-4
3) ఎ-4, బి-2, సి-1, డి-3
4) ఎ-3, బి-1, సి-4, డి-2

**14. బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్ (చెల్లింపుల నిల్వ) ఖాతా అంశాలు?**
1) క్యాపిటల్ అకౌంట్
2) కరెంట్ ఖాతా
3) క్యాపిటల్ అకౌంట్, కరెంట్ ఖాతా
4) వేతనాలు, అద్దెలు

**15. జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. DWCRA | 1. 6వ ప్రణాళిక |
| బి. CDP | 2. 1వ ప్రణాళిక |
| సి. ICDS | 3. 5వ ప్రణాళిక |
| డి. BNY | 4. 10వ ప్రణాళిక |

1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-1, బి-3, సి-2, డి-4
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-1, బి-4, సి-2, డి-3

**16. భారత ప్రభుత్వం 2024-25 సంవత్సరంలో ఎంజీఎన్ఆర్ఈజీ పథకం కోసం అత్యల్ప వేతన రేటును ఏ రాష్ట్రాల్లో నిర్ణయించింది?**
ఎ. బిహార్ బి. ఛత్తీస్‌గఢ్
సి. నాగాలాండ్ డి. అరుణాచల్‌ప్రదేశ్
1) ఎ, బి, సి 2) బి
3) సి, డి 4) బి, డి

**17. 'నేషనల్ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్'కు సంబంధించి కింది వ్యాఖ్యల్లో ఏవి సత్యం?**
ఎ. ప్రస్తుతం దీని ద్వారా 3 అంశాల్లో 12 సూచికలు ప్రామాణికంగా తీసుకుంటున్నారు
బి. ఆరోగ్య అంశం భారత్వం 1/3
సి. ఇటీవల విడుదల చేసిన సూచికల ప్రకారం భారతదేశ పేదరిక శాతం 11.28 శాతం
డి. ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యంత స్థాయిలో పేదరిక తగ్గుదల కనిపించినది
1) ఎ, డి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) అన్నీ సరైనవే

**18. పంచవర్ష ప్రణాళిక, దాని వ్యవధి ఆధారంగా కింది వాటిని జతపర్చండి.**

| | |
|---|---|
| ఎ. రోలింగ్ ప్లాన్ | 1. 1974-79 |
| బి. 2వ పంచవర్ష ప్రణాళిక | 2. 1978-80 |
| సి. వార్షిక ప్రణాళిక | 3. 1966-69 |
| డి. 5వ ప్రణాళిక | 4. 1956-61 |

1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-2, బి-4, సి-1, డి-3
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-1, బి-2, సి-3, డి-4

**19. నీతి ఆయోగ్‌కు సంబంధించి కింది వివరణల్లో సరైనవి ఏవి?**
ఎ. ప్రణాళిక సంఘం స్థానంలో భారత ప్రభుత్వం నీతి ఆయోగ్‌ను ఏర్పాటు చేసింది
బి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి ప్రక్రియలో కీలకమైన, దిశాత్మకమైన, శాస్త్రీయమైన, సాంకేతికమైన ఉత్పాదితాలను అందిస్తుంది
సి. సహకారం ద్వారా పరిజ్ఞానాన్ని, నవకల్పనను, ఎంట్రప్రెన్యూరల్ మద్దతును అందిస్తుంది
డి. నీతి ఆయోగ్ ప్రస్తుత వైస్ చైర్మన్‌గా సుమన్ బేరి ఉన్నారు
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) అన్నీ సరైనవే

**20. భూ సేకరణ చట్టం- 2013కు ఎన్‌డీఏ ప్రభుత్వం అత్యవసర ఆదేశం ద్వారా సవరణలు తెచ్చింది. దీనిలో సరైనవి గుర్తించండి.**




ఎ. రక్షణ ఉత్పత్తులు, గ్రామీణ అవస్థాపన, గృహ సముదాయం, పారిశ్రామిక కారిడార్లు, పీపీపీ ప్రాజెక్టులకు సామాజిక ప్రభావ మదింపు నుంచి మినహాయింపు
బి. ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్ విద్యాసంస్థలను చేర్చేందుకు 'ప్రజోపయోగం' నిర్వచనాన్ని విస్తృతం చేయడం
సి. 5 సంవత్సరాల పాటు ఉపయోగించని భూమిని తిరిగి యజమానులకు అప్పగించాలని భూ సేకరణ చట్టం- 2013 చేసిన ప్రతిపాదనను సవరిస్తూ 7 సంవత్సరాల కంటే ఎక్కువ లేదా ప్రాజెక్టు ఏర్పాటు చేసే సమయంలో ప్రకటించే ఎంత కాలానికయినా పొడిగించవచ్చు
1) ఎ, సి 2) బి, సి
3) ఏదీకాదు 4) అన్నీ సరైనవే

**21. నీలి ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ) అంటే ఏమిటి?**
1) చేపల ద్వారా వచ్చే లాభం
2) సముద్ర ఆధారిత ఆర్థికాభివృద్ధి
3) డాల్ఫిన్ ఉత్పత్తి ద్వారా వచ్చే లాభం
4) ఆకాశ ఆధారిత ఆర్థికాభివృద్ధి

**22. కింది వాటిలో ఏవి తప్పు?**
ఎ. కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ
బి. దేశంలో రైల్వే బడ్జెట్‌ను 96 సార్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు
సి. కేంద్ర ప్రభుత్వం 2017-18 బడ్జెట్ నుంచి ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల వర్గీకరణ స్థానంలో మూలధన, రెవెన్యూ వ్యయాలుగా మార్పు చేసి ప్రవేశ పెట్టారు
డి. ప్రాథమిక లోటు అంటే కోశ లోటు - వడ్డీ చెల్లింపులు
1) అన్నీ సరైనవే 2) బి తప్పు
3) ఎ, డి తప్పు 4) అన్నీ తప్పు

**23. ప్రపంచంలో అత్యధిక జీడీపీ కలిగిన మొదటి 5 దేశాలను అవరోహణ క్రమంలో అమర్చండి.**
ఎ. చైనా బి. అమెరికా
సి. జర్మనీ డి. జపాన్ ఇ. ఇండియా
1) బి, ఎ, డి, సి, ఇ
2) ఎ, బి, సి, డి, ఇ
3) బి, ఎ, సి, డి, ఇ
4) బి, ఎ, ఇ, డి, సి

**24. 16వ ఆర్థిక సంఘంలో సరైనవి గుర్తించండి.**
ఎ. అధ్యక్షుడు- అరవింద్ పనగారియా
బి. ఇతర సభ్యులు- అజయ్ నారాయణ్ ఝా, అనీ జార్జి మాథ్యూ, మనోజ్ పాండ
సి. సిఫారసులు పని చేసే కాలం- 2026-31
1) ఎ, సి 2) బి, సి
3) ఎ, బి 4) అన్నీ సరైనవే

**25. రోస్టో సంప్రదాయ నాగరికతలో అభివృద్ధి దశలను దశల వారీగా అమర్చండి.**
ఎ. సంప్రదాయ సమాజం
బి. ప్లవన దశకు ముందున్న దశ
సి. ప్లవన దశ
డి. పరిపక్వత దశకు గమనం
ఇ. అధిక వస్తు వినియోగ కాలం
1) ఎ, బి, సి, డి, ఇ
2) ఎ, బి, డి, ఇ, సి
3) ఎ, సి, బి, డి, ఇ
4) ఇ, డి, సి, బి, ఎ

**26. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ నుంచి అప్పు తీసుకోవడానికి కింది వారిలో అర్హులెవరు?**
1) ఎస్సీ/ ఎస్టీ స్త్రీలు, ఎస్సీ/ ఎస్టీలు కాని స్త్రీలు
2) స్వయం సహాయం పథకం కింది మహిళా సంఘాలు
3) ఎస్సీ/ ఎస్టీ, ఎస్సీ/ ఎస్టీ కాని పురుషులు
4) పై వారు ఎవరైనా

**27. హరిత విప్లవాన్ని కింది వాటిలో ఒకదానిగా కూడా పిలుస్తారు?**
1) సమాచారం, కమ్యూనికేషన్ టెక్నాలజీ
2) పాల విప్లవం
3) పారిశ్రామిక విప్లవం
4) విత్తనాలు, ఎరువులు, సాగునీరు, టెక్నాలజీ

**28. దేశ జాతీయాదాయాన్ని కొలిచేటప్పుడు కింది ఎంపికలో దేనిలో గ్రీన్ అకౌంటింగ్ అంచనా వేస్తారు?**
1) దేశ మొత్తం పౌల్ట్రీ ప్రాంతం
2) ఒక దేశ అటవీ నిర్మూలన భూమి
3) కాలుష్యం, పర్యావరణ నష్టం
4) సాగు భూమి ప్రాంతం

నోట్: గతవారం 26వ ప్రశ్నకు జవాబు 1గా చదువుకోగలరు.

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-1, | 2-3, | 3-4, | 4-1, |
| 5-2, | 6-3, | 7-2, | 8-2, |
| 9-1, | 10-3, | 11-1, | 12-1, |
| 13-4, | 14-3, | 15-1, | 16-3, |
| 17-4, | 18-1, | 19-4, | 20-4, |
| 21-2, | 22-2, | 23-3, | 24-4, |
| 25-1, | 26-2, | 27-4, | 28-3. |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

